www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -168 గురువారం 29 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

- రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో
- తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు
- అనంతరం మీడియాతో మాట్లాడిన
- సీఎం రేవంత్ రెడ్డి
- గత పాలకులు పదేళ్లుగా తెలంగాణ
- తల్లిని మరుగున పడేశారని ఆవేదన
- డిసెంబరు 9న తెలంగాణ తల్లి
- విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ప్రకటన



హైదరాబాద్, ఆగస్టు 28(ప్రజావినికిడి:

తెలంగాణ సచివాలయంలో డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే స్థలపరిశీలన చేసిన చోట విగ్రహం ఏర్పాటుకు పూనుకుంది. ఈ మేరకు బుధవారం భూమి పూజ నిర్వహించింది.

మిగతా 2లో.

## కోట్లాది మందికి గౌరవం కల్పించిన 'జన్ ధన్'కు పదేళ్లు..

**ప్రధాని మోదీ స్పెషల్ ట్వీట్!**

**2014లో 'జన్ ధన్ యోజన' పథకాన్ని ప్రారంభించిన ఎన్‌డీఏ ప్రభుత్వం**

**ఈ ఏడాది ఆగస్టు 14 నాటికి 53.1 కోట్లకు చేరిన లబ్ధిదారుల సంఖ్య**

**అలాగే 2.3 ట్రిలియన్ రూపాయలు దాటిన డిపాజిట్లు**

న్యూ ఢిల్లీ ఆగస్టు 28(ప్రజావినికిడి:

దేశంలో ఆర్థిక సమ్మిళితత్వం పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి గౌరవం కల్పించిన 'జన్ ధన్ యోజన' పథకానికి పదేళ్లు పూర్తయ్యాయంటూ ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా గుర్తు చేశారు. "ఈ రోజు ఇదో అద్భుత సందర్భం. జన్‌ధన్ యోజనకు పదేళ్లు. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన లబ్ధిదారులందరికీ అభినందనలు. జన్ ధన్ యోజన ఆర్థిక సమ్మిళితత్వాన్ని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి, ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం కీలకంగా మారింది" అని ప్రధాని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, 2014లో ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం.. పొదుపు ఖాతాలు, క్రెడిట్, ఇన్సూరెన్స్, పెన్షన్‌ల వంటి ఆర్థిక సేవలను సరసమైన ధరలకు అందించడంలో కీలకపాత్ర పోషించింది. ఈ ఏడాది ఆగస్టు 14 నాటికి ఈ పథకంలోని లబ్ధిదారుల సంఖ్య 53.1కోట్లకు చేరింది. ఈ లబ్ధిదారుల్లో దాదాపు 300 మిలియన్ల మంది మహిళలు ఉండడం విశేషం. అలాగే డిపాజిట్లు 2.3 ట్రిలియన్ రూపాయలు దాటాయి.

## రైతు వ్యతిరేక విధానాలు ఇప్పటికైనా వీడండి



**మేనిఫెస్టో హామీలకు**

**కాంగ్రెస్ మంగళం**

**కత్తిమీద సాములా పంటలు**

**పండించడం...విక్రయించడం**

**సిఎం రేవంత్‌కు ?**

**హరీష్ రావు లేఖ**

హైదరాబాద్, ఆగస్టు 28(ప్రజావినికిడి:

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ నేతలు మంగళం పాడారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. అదే తీరుగా ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారిందన్నారు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలు, జిల్లాల్లో తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. మిగతాది 2లో...

## జిల్లాలో ఓ గ్రామాన్ని దత్తత తీసుకుంటా

**వరంగల్‌లో గవర్నర్ పర్యటన**

**ములుగు జిల్లాలో గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటన**





వరంగల్, ఆగస్టు 28(ప్రజావినికిడి:

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. తొలుత ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించారు. రామప్ప, కోట గుళ్లను సందర్శించారు. లక్నవరం సరస్సును సందర్శించి, బోటు షికారులో తిరిగారు. అంతకుముందు మంత్రలు సీతక్క, పొంగులేటి నాయకులు, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.

మిగతాది 2లో...

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట

## హైడ్రానోటీసులపై వారం పాటు స్టే




హైదరాబాద్ ఆగస్టు 28(ప్రజావినికిడి:

విద్యాసంస్థల కూల్చివేత విషయంలో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలకు భారీ ఊరట లభించింది. పల్లా రాజేశ్వర్ రెడ్డి చెరువులను కబ్జా చేసి విద్యాసంస్థలు నిర్మించారని ఫిర్యాదులు రావడంతో హైడ్రా నోటీసులు జారీ చేసింది. దీంతో పల్లా హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరిపిన కోర్టు, తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. మిగతాది 2లో...

## రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేలా ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్

### రీజినల్ రింగ్ రోడ్డుపై సిఎం సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 28(ప్రజావినికిడి:

జూబ్లీహిల్స్ నివాసంలో రీజినల్ రింగ్ రోడ్ (దక్షిణ భాగం) అలైన్‌మెంట్ పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. త్వరగా భూసేకరణ చేయడంతో పాటు, సర్వీస్ రోడ్లనిర్మాణం తదితర అంశాలను సిఎం చర్చించారు. దీనిని ప్రతిష్టాత్మకంగా సిఎం భావిస్తున్నారు. త్వరగా భూసేకరణ ద్వారా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.



మిగతా 2లో.

## సోనియా, రాహుల్‌కు కూడా బెయిల్ వచ్చింది

### ఎన్డీయేతో కుమ్మక్కయితే వచ్చిందా?: కేటీఆర్

హైదరాబాద్: ఆగస్టు 28(ప్రజావినికిడి:

భారాస, భాజపా ఒక్కటైనందునే ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిందంటూ కాంగ్రెస్ నేతలు పనికిమాలిన ప్రచారం చేస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈ అంశంపై 'ఎక్స్' వేదికగా బుధవారం ఆయన స్పందించారు. "కాంగ్రెస్ నేతలు రాజకీయ ప్రయోజనం పొందాలని కుటిల యత్నాలు చేస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో 2015 డిసెంబరులో సోనియా, రాహుల్ గాంధీలకు బెయిల్ వచ్చింది. కాంగ్రెస్ కూడా ఎన్డీయేతో కుమ్మక్కు అయితేనే బెయిల్ వచ్చిందా? ఇండియా కూటమిలో భాగమైన ఆప్ నేత మనీశ్ సిసోదియాకు కూడా ఇటీవలే బెయిల్ వచ్చింది. ఓటుకు నోటు కుంభకోణంలో రేవంత్‌రెడ్డి 2015 నుంచి బెయిల్‌పై ఉన్నారు. ఇవన్నీ ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే జరిగాయి. వీరంతా ఎన్డీయే భాగస్వాములేనని అనుకోవాలా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**(మొదటి పేజి తరువాయి)**
సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రక్రియ చేపట్టారు. వేదమంత్రాలుగా సాక్షింగా 11 గంటలకు రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికారులు పలుమార్లు చర్చించి సచివాలయంలో పోర్టికోకు ఎదురుగా విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారు. మెయిన్ గేట్ నుంచి భవనం లోపలకు వెళ్ళే క్రమంలో అందరికీ కనిపించేలా దాన్ని రూపొందిస్తున్నారు. అక్కడే ఇవాళ భూమి పూజ జరిగింది. దీన్ని శరవేగంగా డిసెంబర్ 9 నాటికి పూర్తి చేయాలి ప్రభుత్వం సంకల్పించింది. 2009లో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం తెలంగాణ ఇస్తున్నట్టు ప్రకటించారు. అందుకే ఆ తేదీన విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ ఆర్టిస్టులు, తెలంగాణకు చెందిన కళాకారులు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాలను పరిశీలించిన తర్వాత ఫైనల్ విగ్రహాన్ని ఖరారు చేయనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే ఉంటుందంటున్నారు. విగ్రహం తెలంగాణ సంస్కృతి చాటి చెప్పేలా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజల దయాగుణం, త్యాగనిరత, మహిళల రూపం అన్నీ కలిసేలా రూపొందించనున్నారు. దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు చెప్పడంతోనే ఇప్పుడు హడావుడిగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారన్నారు. సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనమని తెలంగామ రాష్ట్ర ఏర్పాటు నిరూపిచిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. పదేళ్లు పరిపాలన చేసిన వారు తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారని విమర్శించారు. నేనే తెలంగాణ.. తెలంగాణనే నేను అనే విధంగా గత పాలకులు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ప్రజాప్రభుత్వం అలాంటి విధానాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. సచివాలయం తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు గుండెకాయలాంటిదని అందుకే అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గత పాలకులు పదేళ్ల సచివాలయంలోకి ప్రజలకు ప్రవేశం కల్పించలేదని తెలిపారు. అదే కాకుండా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు వారికి మనసు రాలేదని ఆరోపించారు. ట్యాంక్ బండ్ నలువైపులా ఎంతో మంది ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. దేశం కోసం ప్రాణాలు



అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం లోటుగా కనిపించిందని అభిప్రాయపడ్డారు. మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీన్ని వివాదం చేసేందుకే తెలంగాణ తల్లి విగ్రహంతో ముడి పెట్టారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి వాళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభిస్తామని ఇప్పటికే రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విగ్రహం ఏర్పాటుకు ఇవాళ రేవంత్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఇవాళ శుభ దినమని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి తెలంగాణ తల్లి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2004 కరీంనగర్‌లో తమ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ మాట ఇచ్చారని.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత అనేక రకాలుగా వెనుక బడ్డారన్నారు. తెలంగాణ తల్లిని వెనక్కి నెట్టి వారే సర్వం అన్నట్లు గత పాలకులు వ్యవహరించారన్నారు. ముళ్ళ కంచె ఏర్పాటు చేసుకొని రాజ భోగం అనుభవించారన్నారు. అది ఒకప్పుడు ఘడీల భవనమని.. ఇప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవనమని పేర్కొన్నారు. పదేళ్ల ముఖ్యమంత్రి , మంత్రులు ఎవరూ అందుబాటులో లేరని.. అసలు సచివాలయంలోకి సామాన్యులకు ఎంట్రీయే లేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల కోట్లు ఖర్చు చేసి సచివాలయం నిర్మించిన వాళ్లకు కోటి రూపాయలు పెట్టి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేకపోయారని రేవంత్ విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదురుగా పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సచివాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో కొంతమంది తమ కోసం ఆపారన్నారు. తెలంగాణ తల్లి అంటే దర్పం, పోరాట పటిమకు స్పూర్తి అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ తల్లి దొరల కోటలో బందీ కావొద్దన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలు ఇప్పటికైనా వీడండి

**(మొదటి పేజి తరువాయి)**
ఆహార పంటల బదులు పప్పుధాన్యాల సాగుతో మెరుగైన లాభాలు సాధించ వచ్చన్న రైతుల ఆశలు అడియాశలు చేసేలా మీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారటంతో రైతులు క్వింటాకు రూ.2,500 పైగా నష్టపోతున్నారన్నారు. ఈ సంవత్సరం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీష్ రావు తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం ప్రదర్శించడం పెసర పంట రైతులకు శాపంగా మారిందన్నారు. కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించే పరిస్థితి లేదని ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, నారాయణ పేట, సూర్యపేట తదితర జిల్లాల రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ఇప్పటికే రుణమాఫీ, రైతు బంధును అటకెక్కించిన మీ ప్రభుత్వం మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేలా ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్

**(మొదటి పేజి తరువాయి)**
రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నూతనంగా ఏర్పడనున్న ఫోర్త్ సిటీలో నెలకొల్పనున్న పరిశ్రమలు, వాటిలో పని చేసే అధికారులు, సిబ్బందికి వారి కుటుంబాలకు విద్యా, వైద్య, ఇతర వసతులు అందుబాటులో ఉండేలా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు.
జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, రేడియల్ రోడ్ల నిర్మాణం, డ్రైపోర్ట్‌ను సీ పోర్ట్‌కు అనుసంధానించే గ్రీన్ ఫీల్డ్ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. గత వారం జరిగిన సమీక్షలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో ముఖ్యమంత్రి పలు మార్పులు సూచించారు. దానికి అనుగుణంగా అధికారులు అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు చేశారు. అందులో కొన్ని తేడాలు ఉండడంతో మరిన్ని మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. ఆ మార్పులకు అనుగుణంగా అలైన్‌మెంట్ మార్చాలనిఅది ఫైనల్ అయిపోతే తర్వాత కార్యాచరణ వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.
ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్ల ప్రగతిపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రతిపాదిత రేడియల్ రోడ్ల ప్రాంతంలో ముందుగానే భూ సమీకరణ, భూ సేకరణ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు భూ సేకరణ చేసేటప్పుడు మానవీయ కోణంతో ఆలోచించాలని, భూ నిర్వాసితులతో సానుభూతితో వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. సాధ్యమైనంత ఎక్కువ పరిహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పరంగా అదనంగా ఏవిధమైన సహాయం చేయగలమో చూసి అలా చేయాలన్నారు.డ్రైపోర్ట్ నిర్మాణం విషయంలో మచిలీపట్నం, కాకినాడ రేవులను పరిగణనలోకి తీసుకోవాలని, దూరంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ మార్గానికి సుముఖంగా ఉంది, తెలంగాణ ప్రయోజనాలకు ఏరకంగా మేలు జరుగుతుందనే విషయం ప్రాధాన్యతలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇవన్నీ అధ్యయనం చేశాకే గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది.
రైలు, జల మార్గంతో కూడిన ఇన్‌ల్యాండ్ వాటర్ వేలకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలపగా.. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడైనా అలాంటిది ఉందా%ొ%? సక్సెస్ రేట్ ఎలా ఉంది.. ప్రతిపాదనలేనా%ొ% వాస్తవ రూపం దాల్చే అవకాశం ఉందా అనే దానిపై అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా తనకు నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.
ఓఆర్ఆర్ -ఆర్ఆర్ఆర్ మధ్య రావిర్యాల నుంచి అమన్‌గల్ వరకు నిర్మించనున్న రహదారిలో మూడు చోట్ల ఉన్న అటవీ ప్రాంతాలను నైట్ సఫారీలుగా మార్చే అంశంపై కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, నగరం, అటవీ ప్రాంతం సమీపంలోనే ఉండడం అరుదని, ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.
బెంగళూర్‌లో జిందాల్ నేచర్ కేర్ పెట్టారని, మనకు ఉన్న అటవీ ప్రాంతం, అనుకూలతలు తెలియజేస్తే అటువంటివి ఎన్నో వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఫోర్త్ సిటీలోని పరిశ్రమలకు అటవీ ప్రాంతాలను అనుసంధానిస్తే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందంటూ అమెరికాలో యాపిల్ పరిశ్రమ అక్కడ యాపిల్ తోటలోనే ఉన్న అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.
ఈ సందర్భంగా రాచకొండ పరిధిలోని లోయలు%ొ% ప్రకృతి సౌందర్యం సినీ పరిశ్రమను ఆకర్షించడానికి ఉన్న అవకాశాలను వివరించారు.
ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, ఫోర్త్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ సమీకరణ, భూ సేకరణ విషయంలో అన్ని శాఖల అధికారులు కలిసి పని చేయాలని, ఫలితాలే లక్ష్యంగా పని తీరు ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.ప్రతి సమీక్షకు ప్రగతి కనపడాలని అలా లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని హెచ్చరించారు.ఈ సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, పీసీసీఎఫ్ డొబ్రియల్, టీజీఐసీసీ ఎండీ విష్ణువర్దన్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి షానవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# ఎపి, తెలంగాణాలలో మరిన్ని ఎఫ్ ఎమ్ రేడియో స్టేషన్లు

న్యూ ఢిల్లీ ఆగస్టు 28(ప్రజావినికిడి:
దేశవ్యాప్తంగా 234 నగరాల్లో కొత్తగా ఎఫ్.ఎమ్ రేడియో సౌకర్యం కల్పించనుంది. అందులో భాగంగా.. తెలుగు రాష్ట్రాల్లో కూడా మరిన్ని ఎఫ్.ఎమ్ రేడియో కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే ముఖ్యమైన నగరాల్లో ఎఫ్. ఎమ్ రేడియో సౌకర్యం ఉండగా.. తాజాగా మరిన్ని నగరాలలో ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు విస్తరించనున్నాయి. అందులో ఏపీలో 22 పట్టణాల్లో, తెలంగాణలో 10 పట్టణాల్లో ఎఫ్. ఎమ్ రేడియో సౌకర్యం కల్పించనుంది.

## ఎపిలో కొత్తగా 68

ఏపీలో 68 ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. అందులో.. కాకినాడలో 4 స్టేషన్లు, కర్నూల్?లో 4 స్టేషన్లు, ఆదోనిలో 3, అనంతపురం 3, భీమవరం 3, చిలకలూరిపేట 3, చీరాల 3, చిత్తూరు 3, కడప 3, ధర్మవరం 3, ఏలూరు 3, గుంతకల్ 3, హిందూపూర్ 3, మచిలీపట్నం 3, మదనపల్లె 3, నంద్యాల 3, నరసరావుపేట 3, ఒంగోలు 3, ప్రొద్దుటూరు 3, శ్రీకాకుళం 3, తాడిపత్రి 3, విజయనగరం 3.. ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కొత్తగా ఏర్పాటు కానున్నాయి.

## తెలంగాణలో 31

%తెలంగాణలో కూడా 31 ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కానున్నాయి. అందులో.. ఆదిలాబాద్ 3, కరీంనగర్ 3, ఖమ్మం 3, కొత్తగూడెం 3, మహబూబ్ నగర్ 3, మంచిర్యాల 3, నల్గొండ 3, నిజామాబాద్ 4, రామగుండం 3, సూర్యాపేటలో 3.. ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కొత్తగా ఏర్పాటు కానున్నాయి.

## జిల్లాలో ఓ గ్రామాన్ని

# దత్తత తీసుకుంటా

### వరంగల్‌లో గవర్నర్ పర్యటన




**(మొదటి పేజి తరువాయి)**అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేశారు. ఇకపోతే
ములుగు జిల్లాలో ఒక గ్రామాన్ని త్వరలోనే దత్తత తీసు కుంటానని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా గోవిందరావుపేట మండలం బుస్సాపురం గ్రామంలోని పర్యాటక ప్రాంతమైన లక్నవరానికి చేరుకొని ఆయన బస చేశారు. బుధవారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంతో కలిసి సరస్సులో గవర్నర్ స్పీడ్ బోటు షికారు చేస్తూ లక్నవరం అందాలను తలకించారు. తాను ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని గవర్నర్ వెల్లడించారు. అనంతరం సీతక్క మాట్లా డుతూ జిల్లాలో ఓ గ్రామాన్ని దత్తత తీసుకుంటామని గవర్నర్ హామీ ఇవ్వడం చాలా అభినందనీయమని అన్నారు. గవర్నర్ పర్యటనకు సహకరించిన కలెక్టర్, పోలీసులు, ప్రజలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తిరుగు ప్రయాణంలో గవర్నర్ ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాను సందర్శించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అదేవిధంగా విషపురుగు కాటుకు గురైన కానిస్టేబుల్‌ను పరా మర్శించారు. గవర్నర్ వెంట టూరిజం ఎండీ ప్రకాశ్‌రెడ్డి, ఎస్పీ డాక్టర్ పి. శబరీష్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, డీఎఫ్‌వో రాహుల్ కిషన్, అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డితో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట

**(మొదటి పేజి తరువాయి)**
అంతేగాక శుక్ర వారం విచారణ ముగిసే వరకు అనురాగ్, నీలిమ విద్యాసంస్థలను కూల్చవద్దని హైడ్రాకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే కొర్రెముల, నల్లచెరువు రికార్డులు సమర్పించాలని ప్రభుత్వానికి చెప్పింది. కాగా చెరువులు, కుంటలు పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ పరిధిలో చెరువు భూమి కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు అందిన ఫిర్యాదులపై నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే బిఆర్ఎస్ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘట్‌కేసర్ మండలం వెంటాపూర్ పరిధిలోని నాదం చెరువు బఫర్ జోన్లో ఉన్న భూమిని ఆక్రమించి అనురాగ్, నీలిమా విద్యాసంస్థలు నిర్మాణాలు జరిపారని హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విద్యాసంస్థలపై హైడ్రా నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డికి నోటీసులు అందాయి. దీనిపై తమ విద్యాసంస్థలు అన్ని అనుమతు లతోనే నిర్మించామని, ఆక్రమణల పేరుతో అధికారులు తమ ఆస్తుల్లో జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పల్లా హైకోర్టును ఆశ్రయించారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. చిన్న దామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ లో నిర్మాణాలపై ఏడు రోజుల వరకు స్టే విధించింది. సంబంధిత డాక్యుమెంట్లతో ఏడు రోజుల్లోగా తహసీల్దార్ ను కలసి వివరణ ఇవ్వాలని ఆదేశించింది కోర్టు. వివరణ తర్వాత చట్టప్రకారం ముందుకు వెళ్లాలని తహసీల్దార్ ను ఆదేశించింది. 2024, ఆగస్ట్ 28వ తేదీ ఈ మేరకు సమాచారం ఇచ్చారు అధికారులు. దుండిగల్ పరిధిలో ఉన్న చిన్నదామెర చెరువు ఈ÷ుఒ, బఫర్ జోన్ పరిధిలో ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కాలేజీల నిర్మాణం జరిగిందని.. దీనికి సంబంధించి మీ వివరణ ఏంటీ అంటూ నోటీసుల ద్వారా అధికారులు ప్రశ్నించారు. చిన్నదామెర చెరువునకు చెందిన 8 ఎకరాల 24 గుంటల భూమి ఆక్రమణకు గురైందని.. సర్వే నెంబర్లు 489, 485, 458, 484, 492, 489 భూముల్లో భవనాలు, షెడ్స్, వాహనాల పార్కింగ్ నిర్మాణాలు చేపట్టారని.. రోడ్ల నిర్మాణం కూడా చేపట్టారంటూ నోటీసులు ఇచ్చారు రెవెన్యూ అధికారులు. 7 రోజుల్లో కాలేజీల్లో అక్రమ నిర్మాణాలను తొలగించాలని.. లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు అధికారులు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం 29 ఆగష్టు 2024

## శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి లో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
జగద్గిరిగుట్ట పిఎస్ పరిధి మల్లారెడ్డి నగర్ ప్రాంతంలోని ప్లాట్ నెంబర్ 240 లో పేకాట ఆడుతున్న ఐదుగురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు..ఎ1-దంపన బోయిన శ్రీనివాస్,ఎ2- మైల యాదగిరి రెడ్డి, ఎ3-పిట్టం లక్ష్మారెడ్డి, ఎ4-బద్దం నారాయణరెడ్డి,ఎ5-పృట వాసుదేవరావు వారి నుండి 10 పేకాట సేట్లు,5 మొబైల్ ఫోన్లు,67,550 నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు..కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న జగద్గిరిగుట్ట పోలీసులు..

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు సాగర్ రెడ్డినూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్,కరణ్,ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



**జంటలను బ్లాక్ మెయిల్..**
**అద్దెకు తీసుకున్న వ్యక్తుల అశ్లీల చిత్రాలను చిత్రీకరించిన శంషాబాద్‌లో ఓయో హోటల్ నిర్వాహకుడు..**
**కేసు నమోదు చేసిన రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీసులు..**


# హోటల్ గదుల్లో రహస్య కెమెరాలు..

**ప్రజావినికిడి, (శంషాబాద్)ఆగస్టు 28,**
శంషాబాద్‌లో ఓయో హోటల్ నిర్వాహకుడి హోటల్ గదిలో రహస్య సీసీ కెమెరాను హోటల్ నిర్వాహకుడు ఏర్పాటు చేశాడు.రూమ్ అద్దెకు తీసుకున్న వ్యక్తుల అశ్లీల చిత్రాలను చిత్రీకరించి బాధితులను ఓయో హోటల్ నిర్వాకుడు బెదిరిస్తున్నాడు. హోటల్ నిర్వాహకుడి బాధను ఎదుర్కొంటున్న ఓ జంట పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు హోటల్‌ను తనిఖీ చేసి రహస్య సీసీ కెమెరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు.నిందితుడు వద్ద నుంచి రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఓయో రూమ్స్ ఎక్కువగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలుస్తున్నాయి.ఈ క్రమంలోనే దీనిని క్యాష్ చేసుకునేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా ఎక్కడపడితే అక్కడ విచ్చల విడగా ఓయో హోటళ్లు వెలిశాయి. ఇవి యువతీయువకులు ఏకాంతంగా గడిపేందుకు బెస్ట్ లొకేషన్‌గా మారుతున్నాయి.కొన్ని ఓయో రూమ్స్ డ్రగ్స్‌కు కూడా కేంద్రాలుగా మారుతున్నాయి.ఆన్ లైన్ లో రూమ్స్ బుక్ చేసుకుంటున్న యువత గదులలో విచ్చల విడిగా మద్యం సేవిస్తూ.. డ్రగ్స్ తీసుకుంటున్నారు. గదులలో ఇద్దరికి మించి మూడవ వ్యక్తికి అనుతించకపోవడంతో వీటి పట్ల యువతీ, యువకులు ఆకర్షితులవుతున్నారు. ఇలాంటి వ్యవహారాలన్నింటినీ ఓయో హోటల్ నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు.
ఆన్ లైన్ బుకింగ్స్ చేసే హోటళ్లు కొన్ని ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నాయి.ఓయో లాడ్జీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెబితే నిర్వాహకులు ఏకంగా రూమ్స్‌లోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు.




యువతీయువకులు ఏకాంతంగా గడిపిన దృశ్యాలను చూపించి వారిని చెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. బయటపడితే ఎక్కడ ఇబ్బందులు తలెత్తుతాయోనని అడిగినంత డబ్బును ఏదో ఒకరకంగా తీసుకొచ్చి యువతీయువకులు ముట్టజెబుతున్నారు. శంషాబాద్‌లో జరుగుతోంది ఇదే. గదుల కోసం వచ్చే వారి ఆధార్,ఇతర గుర్తింపు కార్డులు తీసుకోవాలని పోలీసులు చెబుతున్నా నిర్వాహకులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు.ఓయో రూమ్స్ పట్ల సమాజంలోనూ ఒక రకమైన భావన ఏర్పడింది.ఇవి అసాంఘిక కార్యకలాపాలకు నిలయమని పేరు రావడంతో దంపతులు ఎవరైనా సరే..ఈ ఓయో రూములకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి హైడ్రా షాక్..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి హైడ్రా షాక్ ఇచ్చింది. మర్రి రాజశేఖర్ ఇంజినీరింగ్ కాలేజీలకు హైడ్రా నోటీసులు పంపింది. దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కాలేజీలను అక్రమంగా నిర్మించారంటూ హైడ్రా నోటీసులు పంపింది. వీటిని చిన్న దామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో కట్టారంటూ ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో అధికారులు నోటీసులు పంపించారు.దీనిపై 15రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.
కాలేజీలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవంటూ రాజశేఖర్ రెడ్డిని హైడ్రా హెచ్చరించింది. దామెర చెరువులో నిర్మించిన మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీలను ఇటీవల హైడ్రా బృందం పరిశీలించింది.వాటిని అక్రమంగా నిర్మించారంటూ అధికారులు నిర్ధారణకు వచ్చారు.అయితే గతంలో చిన్నదామెర చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన కొన్ని భవనాలను మున్సిపల్ అధికారులు ఇప్పటికే కూల్చివేశారు.




## అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నూతన కమిటీ నియామకం..

### హాజరైన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్..





ప్రజావినికిడి,(నాగోల్):
బుధవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నూతన కమిటీని నియమించుకున్న సందర్భంగా కమిటీ సభ్యులు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.
మరియు కాలనీ అభివృద్ధి అలాగే సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది.
స్పందించిన కార్పొరేటర్ అతి త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు దప్పు రాజు కాలనీ అధ్యక్షులు దప్పు వినోద్, ఉపాధ్యక్షులు వేణు, జనరల్ సెక్రటరీ అనిల్, క్యాషియర్ దప్పు సాయికిరణ్,కో క్యాషియర్ పిల్లాయిపల్లి నరసింహా, మైనం రాజేశ్వర్ తదితరులు కాలనీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అక్కరకు రాని విగ్రహాలను కూల్చుడు ఖాయం: కెటిఆర్



హైదరాబాద్,ప్రజావినికిడి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సోనియాగాంధీని దయ్యం, పిశాచి, బలిదేవత అన్న నువ్వా రాజీవ్ గాంధీమీద ప్రేమ ఒలకబోసేది అంటూ రేవంత్ పై మండిపడ్డారు బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్.. దొడ్డి దారిన పిసిసి ప్రసిడెంట్ అయ్యి ఇవాళ రాజీవ్ గాంధీ మీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ అసలురంగు అందరికీ తెలుసంటూ విమర్శలు కురిపించారు%ా% ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.. నీఆలోచనల్లో కుసంస్కారం %ా% నీ మాటలు అష్ట వికారం అంటూ రేవంత్ పై విరుచుకుపడ్డారు..తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే నని అన్నారు.గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటది అంటూ చెప్పారు.. మళ్ళీ చెప్తున్నాం, రాసి పెట్టుకో . తెలంగాణకు అక్కరకురాని వాళ్ళ బొమ్మలను తొలగిస్తాం. తెలంగాణ తల్లిని సమున్నతంగా ప్రతిష్టిస్తాం అని కెటిఆర్ పేర్కొన్నారు..

### శ్రీశ్రీశ్రీ లలిత శివ ఆంజనేయ స్వామి దేవాలయములో

# విగ్రహ ప్రతిష్ఠ.. కార్యక్రమంలో పాల్గొన్న

## మాజీ మంత్రి.. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..





ప్రజావినికిడి,(మహేశ్వరం):
మహేశ్వరం నియోజకవర్గము పరిధి,కందుకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లలితా శివ ఆంజనేయ స్వామి దేవాలయములో శ్రీశ్రీశ్రీ గణపతి,సుబ్రహ్మణ్య, శివ,నంది శ్రీ లలితా త్రిపుర సుందరి,శ్రీ ఆంజనేయ,నాగ, శిఖర,నవగ్రహ, ధ్వజస్తంభ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దేవతామూర్తుల ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు శ్రీమతి.పి. సబితా ఇంద్రారెడ్డి దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొనటానికి విచ్చేసిన గౌరవనీయులు సబితా ఇంద్రా రెడ్డి కి స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు వేద పండితులు,ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. తధానంతరం పూజలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి కి వేద పండితులు తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, దేవతామూర్తుల దయవలన ప్రజలందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కవిత ఒక ఆడపిల్ల.. ఆమెపై అంత కక్ష ఎందుకు?

ప్రజావినికిడి,(హైదరాబాద్):
కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి పులి మీద స్వారీ చేస్తున్నారని అన్నారు. చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎస్ రంగనాథ్ మంచి మనిషి అని... పనిలో స్పీడ్ ఉందని కూనంనేని కొనియాడారు. చెరువులు,శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌ను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కవిత ఒక ఆడపిల్ల అని.. ఆమె తప్పు చేసిందా ఒప్పు చేసిందా అనేది కోర్టులు డిసైడ్ చేస్తాయని పేర్కొన్నారు.ఆడపిల్ల మీద అంత కక్ష ఎందుకు అని కూనంనేని ప్రశ్నించారు. రాజకీయంగా ఏమైనా చేయాలనుకుంటే కేసీఆర్‌తో చూసుకోవాలని.. ఆమెపై రాజకీయం ఎందుకని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ విషయంలో పట్టింపులు



ఎందుకని కూనంనేని ప్రశ్నించారు. ఇచ్చినవి ఇచ్చామని.. ఇవ్వనివి లేదని చెప్పాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుకు నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు.చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని.. వారికి రుణమాఫీ చేయరా? అని కూనంనేని నిలదీశారు.ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు అని కూనంనేని పేర్కొన్నారు.సెప్టెంబర్ 17 ను అధికారికంగా చేస్తే ముస్లింలు వ్యతిరేకించరని తెలిపారు.హైదారాబాద్ జంట నగరాల పరిధిలో ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో వాటి లిస్ట్‌ను హైడ్రా విడుదల చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కూనంనేని కోరారు.ఆర్ఎస్ఎస్ కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో మాట కాకుండా అందరూ కలిసి ఒకే మాట చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్‌తో పోల్చితే కాంగ్రెస్ వెయ్యి పాళ్ళు నయమని చివరిలో కూనంనేని ప్రశంసించారు. మొత్తానికి కూనంనేని అయితే ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలైతే చేశారు.మిత్రపక్షంగా ఉండి కూడా విమర్శలు గుప్పించడం ఆసక్తికరంగా మారింది.

### శంషాబాద్ విమానాశ్రయంలో ఎమ్మెల్సీ కవిత కు

# బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం...





ప్రజావినికిడి (శంషాబాద్): ఆగస్టు 28,
బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఆమెకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కవితపై పార్టీ శ్రేణులు పూలవర్షం కురిపించాయి.బోకేలు ఇచ్చేందుకు కార్యకర్తలు, అభిమానులు పోటీపడ్డారు.తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన వారిని చూసిన కవిత పిడికిలి బిగించి జై తెలంగాణ అంటూ నినదిస్తూ.. పార్టీ శ్రేణులకు అభివాదం చేశారు. అనంతరం భారీ కార్ల ర్యాలీతో సాయంత్రం జూబ్లీహిల్స్‌ని నివాసానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తుందని చెప్పారు.తాను ఎలాంటి తప్పు చేయలేదన్నారు.తాను కడిగిన ముత్యంలా అపవాదుల నుంచి బయటపడతానన్న కవిత..నిజం కోసం పోరాటం చేస్తూనే ఉంటానన్నారు. ప్రజాక్షేత్రంలో ఇంకా బలంగా పనిచేస్తామమన్నారు. ఇంటికి చేరుకున్న కవితకు నివాసంలో తల్లి శోభ,కేటీఆర్ సతీమణి శైలిమతో పాటు ఇతర కుటుంబీకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సోదరుడు కేటీఆర్‌కు కవిత రాఖీ కట్టారు.అలాగే, కుటుంబీకులను ఆలింగనం చేసుకొని.. తల్లి శోభమ్మ పాదాలకు నమస్కరించారు.రేపు ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌కు చేరుకొని కేసీఆర్‌తో భేటీ అవుతారు.

# కవిత విడుదలతో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకో వడం సిగ్గుచేటు..

### బిజెపి,బిఆర్ఎస్ కుమ్మక్కుకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?

### శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):ఆగస్టు 28, కవిత విడుదల కావడంతో పెద్దగా ఏదో విజయం సాధించినట్లు టిఆర్ఎస్ పార్టీ సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఖైరతాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మహిళలు సిగ్గుపడేలా లిక్కర్ మాఫియా కేసులో ఇరుక్కొని జైలు నుంచి విడుదల కావడం అంత గొప్ప విషయమా అని ఆమె ప్రశ్నించారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంపై చెప్పిన మాటలు నిజమయ్యాయని ఆమె స్పష్టం చేశారు.ఆ రెండు పార్టీలు అతి త్వరలో అధికారికంగా ఒకటి కావడం తధ్యమని ఉషశ్రీ జోష్యం చెప్పారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని బిజెపి బారాస రూపాయికారి ఒప్పందాన్ని గమనించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మహిళలంటే కేటీఆర్ కు ఏ మాత్రం గౌరవం లేదని ఇటీవల మహిళలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలే అదొక నిదర్శనమని ఆమె అన్నారు.గత ఎన్నికలలో బీఆర్ఎస్ కు మహిళలు తగిన గుణపాఠం చెప్పిన కేటీఆర్ కు బుద్ధి మారలేదని ఉషశ్రీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంత ముందు ఇచ్చిన హామీల మేరకు ఆరు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తుంటే, తట్టుకోలేని బిఆర్ ఎస్ నాయకులు వాటిపై బురద జల్లి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని,కేటీఆర్ ఉసిగొల్పే బాగోతాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆరోపించారు.

## సహాభావన టౌన్ షిప్ సి బ్లాక్ లో నూతన ఓపెన్ (ZYM) జిమ్ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(నాగోల్):బుధవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సహాభావన టౌన్ షిప్ సి బ్లాక్ లో నూతన ఓపెన్ (ZYM) జిమ్ పనులకు కొబ్బరికాయ కొట్టిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ని అనంతరం సి బ్లాక్ సభ్యులు వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది.
స్పందించిన కార్పొరేటర్ అతి త్వరలోనే ప్రతి సమస్య తొందరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాభావణ సి బ్లాక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మీర్పేట్ కార్పొరేషన్ లోని మూడు చెరువులు సందర్శించిన

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్..





ప్రజావినికిడి,(బాలాపూర్):
బుధవారం రోజు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపీఎస్ మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ మీర్పేట్ కార్పొరేషన్ లోని మూడు చెరువులు సందర్శించారు. చెరువులోని ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్,ప్రభుత్వ స్థలాలు ఆక్రమించినటువంటివి పర్యవేక్షించి వీటి సంబంధించింది ఆక్రమించినటువంటి స్థలాల పత్రాలు కానీ ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ వీటి సంబంధించిన రికార్డు రెండు మూడు రోజుల్లో హైడ్రా ఆఫీస్ కి తీసుకురావాలని మండల రెవిన్యూ అధికారులకి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకి ఇరిగేషన్ అధికారులకి తీసుకొని రావాలని తెలియజేశారు. కార్పొరేషన్ లోని వివిధ అక్రమ నిర్మాణాలను దగ్గరుండి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్,నీలార వినాయక్,సౌందర్య విజయ్ కలిసి పూర్తి వివరాలు తెలియజేయడం జరిగింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# జెమ్ కిడ్నీ హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం..

## ప్రారంభించిన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి..





ప్రజావినికిడి, (ఎల్బీనగర్):ఆగస్టు 28,
ఎల్బీనగర్ నియోజకవర్గంలో ని ప్రాంత వాసులకు అత్యున్నత స్థాయి కిడ్నీ వైద్య చికిత్సలు అందించేందుకు సాగర్ రోడ్డు సమీపంలో యశోద నగర్ లో మేనేజింగ్ డైరెక్టర్, యూరాలజీ డాక్టర్ బి. సంతోష్ నూతనంగా ఏర్పాటు చేసిన జెమ్ కిడ్నీ హాస్పిటల్ (యూరాలజీ, అంౡ్రాలజీ, లాప్రోస్కోపీ )ను వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,డాక్టర్ బి.సంతోష్,డాక్టర్ ఉష్శ్రీ లతో ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ లోని పలు విభాగాలను సందర్శించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు.ఆస్పత్రికి వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో చికిత్సలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం డాక్టర్ బి.సంతోష్ ను అభినందించారు. ఎండి.యూరాలజిస్ట్ డాక్టర్ బి.సంతోష్ మాట్లాడుతూ,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో 25 పడకలతో జేమ్ కిడ్నీ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని,కిడ్నీ చికిత్స విభాగంలో అత్యధిక సాంకేతికత అందుబాటులో ఉందని అత్యంత నైపుణ్యం కలిగిన స్పెషలిస్టుల, నర్సులు టెక్నీషియన్ల బృందంతో ఇక్కడ అత్యున్నత స్థాయి చికిత్సలను అందిస్తామని తెలిపారు. సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని సంకల్పాన్ని ప్రజలకు వివరించేందుకు, వైద్యము అందించేందుకు తమ ముందుంటామని తెలిపారు.

# ఏషియన్ ఫార్మసీ మెడికల్ జనరల్ స్టోర్ ఘనంగా ప్రారంభోత్సవం..



ప్రజావినికిడి,(కొత్తపేట):
బుధవారం రోజు కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ చౌరస్తా మెయిన్ రోడ్ లో నూతన ఏషియన్ ఫార్మసీ ప్రారంభించడం జరిగింది.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కొత్తపేట డివిజన్ స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం షాప్ నిర్వాహకులు కార్పొరేటర్ కు శాలువతో సన్మానించి శుభాభి వందనాలు తెలిపారు. కార్పొరేటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.షాప్ నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద 20% డిస్కౌంట్ తో మెడిసిన్స్ ఇవ్వబడుతుందని అలాగే ఫ్రీ హోమ్ డెలివరీ సదుపాయం కూడా ఉందని తెలిపారు.షాప్ నిర్వాహకులు నరేష్,శివ,యశ్వంత్, ఉపేందర్ అలాగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మేన్స్ వేర్ ని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం వాసులు కె. శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న బ్లూసి మేన్స్ వేర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని బ్లూస్ సి మేన్స్ వేర్ ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, శ్రీధర్ వర్మ, రెహానా బేగమ్,శ్రీకాంత్ నేత, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, హరికిరణ్,కరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిఎన్ఆర్ పాలి క్లినిక్ ఘనంగా ప్రారంభోత్సవం..





ప్రజావినికిడి,(హయత్ నగర్):
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి కాలనీ,బొమ్మల గుడి మెయిన్ రోడ్ లో డాక్టర్ రామచందర్ (ఎంబిబిఎస్),బండి గణేష్ నేతృతంలో ఏర్పాటుచేసిన జిఎన్ఆర్ పాలి క్లినిక్ ను ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా.. హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి పాల్గొని హాస్పిటల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీవాసులకు అతి సమీపంలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని, అదేవిధంగా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్ ఫీజు పరిమితికి ఉండే విధంగా,ప్రతి పేదవానికి కూడా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందేలా చూడాలని హాస్పిటల్ యాజమాన్యానికి వారు సూచించడం జరిగింది.అత్యాధునిక వైద్య పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పేదలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు కృషి చెయాలని,రోగులకు సేవలు అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజా నిర్మాణం లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాకులు మాట్లాడుతూ,మా దగ్గర జనరల్ ట్రీట్మెంట్ ఫార్మసీ ల్యాబ్స్ నేబ్రిలేషన్స్ బెడ్స్ చిన్న పిల్ల నుండి పెద్దవారి వరకు అన్ని రకాలైన వైద్య సేవలు అందిస్తారని అదేవిధంగా అపాయింట్మెంట్ చేసుకునే వారికి స్పెషల్ డాక్టర్తో ప్రత్యేక చికిత్సలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లాఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , నాయకులు సూర్య నాయక్,నర్సింహా రెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలకు భారీగా ప్రోత్సాహకాలు

హైదరాబాద్ ఆగస్టు 28ప్రజావినికిడి:
:రాష్ట్రంలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుదలపై ప్రభుత్వం దృష్టి సారించింది. మార్కెట్లో మంచి డిమాండ్ ఉ న్న పం డ్లను ఉత్పత్తి చేయటం ద్వారా రైతులకు ఆశించిన రీతిలో లాభాలు సాధ్యపడేవిధంగా పండ్ల తోటలను ఎంపిక చేస్తోంది. ఈ రకం తోటల పెంపకం కోసం పంటల సాగులో రైతులకు చేయూతగా పలు ప్రోత్సహాకాలు అందించనుం ది.రాష్ట్రంలోని ఉద్యాన పంటల విస్తీర్ణంలో ప్రత్యేకించి పండ్ల తోటల సాగు తక్కువగా ఉండడంతో మామిడి తప్ప అరటి మొదలకుకుని మిగతా అన్ని రకాల పండ్లను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. దీంతో మార్కెట్లో అన్ని రకాల పండ్ల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పండ్ల తోటల పెంపకంపై ప్రభుత్వం దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది.పండ్ల తోటల సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు ప్రోత్సహం కల్పించేందుకు సన్నహాలు చేస్తోంది. అయితే, పండ్ల సాగు కోసం అర్హులైన రైతులు ఎంపిక , ఏఏ రకాల పండ్లతోటల సాగుకు ప్రోత్సాహం ఇవ్వాలి, ఈ పథకం ఎప్పటి నుంచి అమలులోకి తేవాలి అన్నదానిపై ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేస్తోంది.వ్యవసాయరంగంలో ఇతర ఆహార , వాణిజ్య పంటల సాగుతో పోలిస్తే రైతులకు పండ్ల తోటల సాగు ఎంతో కొంత లాభాసాటిగా ఉంటోంది. అదే విధంగా వీటికి మార్కెట్లో కూడా ఏడాది పొడవున డిమాండ్ కొనసాగుతోంది. తెలంగాణ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని (నరేగా) అనుసంధానం చేసి వివిధ రకాల పండ్ల తోటల విస్తీర్ణం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికను అమలు చేయటం ద్వారా రాష్ట్రంలో ప్రతి మండలానికి 50 ఎకరాల్లో పండ్లతోటల సాగును ప్రోత్సహించాలని లక్ష్యాలు రూపొందించుకుంటోంది.రాష్ట్రంలో సన్న చిన్నకారు రైతులకు పండ్లతోటల సాగువైపు మళ్లించేందుకు చర్యలు చేపట్టబోతోంది. పండ్ల తోటల సాగులో భాగంగా రాష్ట్రంలో ఐదెకరాలలోపు సాగుభూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులకు రాయితీ కల్పించి పండ్లతోటలను ప్రోత్సహించాలని ఆలోచిస్తున్నారు. అలాగే రైతులకు ఉపాధి జాబ్ కార్డు కూడా ఉండాలి. వ్యవసాయ, ఉద్యాన (హార్టికల్చర్), నరేగా శాఖ సమన్వయంతో రైతులను ఎంపిక చేయనున్నారు.

# సుమ మేకప్ అకాడమీ స్టూడియో.. ఘనంగా ప్రారంభోత్సవం..

## ప్రారంభం చేసిన జబర్దస్త్ ఫేమ్ వర్ష..









**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఎల్బీనగర్ నియోజకవర్గంలో లోని అష్టలక్ష్మి దేవాలయం రోడ్డులో సుమ మేకప్ అకాడమీ స్టూడియో.. బుధవారం రోజు ప్రారంభోత్సవం చేశారు. సుమ మేకప్ అకాడమీ స్టూడియో..నిర్వాహకులు....సుమ మాట్లాడుతూ,మా వద్ద ఇక్కడ ప్రత్యేకత మేకప్ బ్రైడల్ మేకప్ హెయిర్ స్టైల్ సారీ డ్రాపింగ్ నైల్ ఆర్ట్ ఎలక్ట్రాలసిస్ బ్యూటీ కోర్స్ సెమీ పర్మినెంట్ మేకప్, మేకప్ కోర్స్ కూడా తక్కువ ధరకే నేర్పిస్తాను అని సుమ అన్నారు.జబర్దస్త్ ఫేమ్ వర్ష మాట్లాడుతూ, సుమ మేకప్ అకాడమీ స్టూడియో లో మహిళలకు అతి తక్కువ ధర లో వారికి కావాల్సినటువంటి మేకప్ డిజైన్లను చేయడం చాలా సంతోషం గా ఉన్నదని వర్ష అన్నారు.ఈ కార్యక్రమంలో సుమ బంధుమిత్రులు స్నేహితులు బ్యూటీ షియన్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోల్కతా హత్యాచార ఘటన... తీవ్రంగా కలిచివేసింది

## : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూ ఢిల్లీ ఆగస్టు 28ప్రజావినికిడి:
కోల్కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన యావత్ దేశాన్ని కదిలించింది. దీంతో బాధితురాలికి మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తాజాగా ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. ఈ ఘటనపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్న రాష్ట్రపతి... అదో భయానక ఘటన అని పేర్కొన్నారు. అక్కాచెల్లెళ్లు, కుమార్తెలు ఇలాంటి దారుణాలకు గురికావడాన్ని ఏ నాగరిక సమాజం అనుమతించబోదన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇకనైనా అడ్డుకట్టవేయాలని చెప్పారు. పీటీఐ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కోల్కతా ఘటనపై స్పందిస్తూ రాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆ వార్త తెలియగానే షాకయ్యా



కోల్‌కతా వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటన తననెంతో బాధ పెట్టిందని నటి మాళవిక మోహనన్ విచారం వ్యక్తం చేశారు. మహిళల భద్రత గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మూలాలను కనుగొని వాటికి అడ్డుకట్ట వేయాలన్నారు. ''ఇటీవల మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలు చూస్తుంటే నా హృదయం ముక్కలవుతోంది. నేను ఓ ప్రమోషన్‌లో పాల్గొని మహిళా సాధికారత గురించి మాట్లాడుతున్న సమయంలో ఈ వార్త తెలిసింది. షాక్‌కు గురయ్యాను. ఇలాంటి ఘటనలు మహిళలను నిస్సహాయుల్ని చేస్తాయి. ఎలా.. ఎక్కడ ఎటు నుంచి ఆపద వస్తుందో తెలియడం లేదు. చాలా మంది స్త్రీలు ఇలాంటి ఘోరాల గురించి బయటకు చెప్పడానికి కూడా ఆలోచిస్తుంటారు. వారిపై జరిగిన దాడిని రహస్యంగా ఉంచుతున్నారు. చర్చించాలనుకుంటే ఇలాంటివి ఎన్నో ఉన్నాయి' అని చెప్పారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వైద్య విద్య నియంత్రణ సంస్థ జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ) అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా అన్ని వైద్యకళాశాలలు, వసతిగృహాల్లో వారి భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిస్తూ వైద్య కళాశాలలకు అడ్వయిజరీ జారీ చేసింది.

# నా హృదయం ముక్కలైంది



హేమ కమిటీ రిపోర్ట్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు బాలీవుడ్ నటి స్వరా భాస్కర్. నివేదికలో వెల్లడించిన షాకింగ్ విషయాలపై ఆమె విచారం వ్యక్తం చేస్తూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. కమిటీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ సభ్యులను ఆమె ప్రశంసించారు. వారి వల్లే ఈ కమిటీ ఏర్పడిందని, మలయాళ సినీ ఇండస్ట్రీలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు బహిర్గతం అయ్యాయని తెలిపారు. ''హేమ కమిటీ నివేదికలోని పలు విషయాలు చదివి నేను షాకయ్యా. మహిళలు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూసి నా హృదయం ముక్కలైంది. ఇలాంటి పరిస్థితులు అన్ని రంగాల్లోనూ ఉన్నాయి. సినిమా పరిశ్రమలో పురుషాధిక్యత ఎక్కువ. ఇది రిస్క్‌తో కూడుకున్నది కూడా. సినిమా ప్రారంభం నుంచి విడుదలయ్యే వరకూ ఎంతో డబ్బు ఖర్చు పెడుతుంటారు. ఈ క్రమంలో ఎవరైనా మహిళలు ఇలాంటి సంఘటనల గురించి పెదవి విప్పినా పెద్దగా పట్టించుకోరు. ఇండస్ట్రీలో ఉన్న అగ్ర నటులు, నిర్మాతలు, దర్శకులను అందరూ దేవుళ్లుగా భావిస్తారు. వాళ్లు ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది. వారు ఏదైనా అఘాయిత్యానికి పాల్పడితే.. అక్కడ ఎటువంటి నియమాలు వర్తించవు. ఎవరైనా దాని గురించి బయటకు వచ్చి గట్టిగా తమ స్వరాన్ని వినిపిస్తే.. వారిని ట్రబుల్ మేకర్స్ అని ముద్ర వేసేస్తారు '' అని స్వరా భాస్కర్ తెలిపారు. అన్ని పరిశ్రమల్లోనూ మహిళలకు ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ సిద్ధం చేసిన విషయం తెలిసిందే. ఆ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం తదితర అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది.

# క్రేజీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల


ఉవ్వెత్తున ఎగసి వరస సినిమాలతో యమా స్పీడ్ తో దూసుకొచ్చిన శ్రీలీలకు వాటి పరాజయాలు గట్టి దెబ్బే వేశాయి. తక్కువ టైంలోనే మహేష్ బాబుతో చేసే ఛాన్స్ వచ్చినా దాని ఫలితం నిరాశ కలిగించింది.చిన్న బ్రేక్ తీసుకుని ఎంబిబిఎస్ పరీక్షలు పూర్తి చేసిన ఈ చలాకి భామకు ఆఫర్లయితే ఆగడం లేదు. వివిధ బాషల నుంచి క్రమం తప్పకుండా దర్శకులు కలుస్తున్నారు.నితిన్ రాబిన్ హుడ్ మినహాయించి ప్రస్తుతం తన చేతిలో టాలీవుడ్ మూవీ ఏదీ లేదు. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ఎప్పుడు రీ స్టార్ట్ అవుతుందనే దాని మీద ఇంకా క్లారిటీ లేకపోవడంతో కొంత కాలం మినహాయించాలి. ఇదిలా ఉండగా శ్రీలీలకు మొదటి కోలీవుడ్ అవకాశం తలుపు తట్టినట్టు సమాచారం. ఆకాశం నీ హద్దురా దర్శకురాలు సుధా కొంగర పురాననూరుని తీయబోతున్న సంగతి తెలిసిందే. సూర్య హీరోగా తొలుత ఈ ప్రాజెక్ట్ లాకయ్యింది. కానీ ఏవో కారణాల వల్ల తను తప్పుకున్నాడు.ఇప్పుడిదే మూవీని శివ కార్తికేయన్ తో తెరకెక్కించబోతున్నట్టు తెలిసింది. స్థానికత గురించి వివాదాస్పద అంశం మీద రూపొందబోయే పురాననూరులో డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ విలన్ గా ఎంట్రీ ఇవ్వబోతున్నట్టు తెలిసింది. ఇవన్నీ లీకుల రూపంలో వచ్చినవే తప్ప ఖరారుగా ఇంకా అధికారిక ప్రకటన లేదు.ఒకరకంగా చెప్పాలంటే శ్రీలీలకు ఇది బంపర్ ఛాన్స్. సుధా కొంగర సినిమాల్లో హీరోయిన్ కు నటనపరంగా తగినంత ప్రాధాన్యం ఉంటుంది. అపర్ణ బాలమురళి, రితిక సింగ్ తదితరులు అలా పైకొచ్చిన వాళ్లే. ఈ పురాననూరు సైతం ఆషామాషీ కమర్షియల్ సబ్జెక్టు కాదు. కాంట్రవర్సీ ఉంటుందట.





# మల్టీప్లెక్సుల్లో నాని మాస్ షో

టాలీవుడ్లో నిలకడగా హిట్లు కొడుతూ, రేంజ్ పెంచుకుంటూ వెళ్తున్న హీరో.. నేచురల్ స్టార్ నాని. గత ఏడాది దసరా లాంటి మాస్ మూవీతోనే కాక హాయ్ నాన్న లాంటి క్లాస్ మూవీతోనూ అతను సక్సెస్ సాధించాడు.ఇప్పుడు 'సరిపోదా శనివారం' అనే మాస్, క్లాస్ మిక్స్ అయిన సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. నాని కెరీర్లోనే అత్యధిక బిజినెస్ చేసిన చిత్రమిది. అలాగే హైప్ పరంగా కూడా నాని కెరీర్లో ఇది టాప్‌లో నిలుస్తుందని చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి సిటీలో, టౌన్లో ఒక పెద్ద హీరో సినిమా రేంజిలో ఇది రిలీజవుతోంది. హైదరాబాద్ సిటీలో వందల షోలు ఇచ్చారు 'సరిపోదా శనివారం' చిత్రానికి. ప్రతి మల్టీప్లెక్స్‌లోనూ మినిమం ఐదు షోలు పడుతున్నాయి. పెద్ద మల్టీప్లెక్సుల్లో అయితే 10 ప్లస్ షోలు వేస్తున్నారు. వాటికి స్పందన కూడా చాలా బాగుంది. బుక్ మై షో ఓపెన్ చేసి చూస్తే.. మల్టీప్లెక్సుల్లో ప్రతి షో ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో ఉంది. కొన్ని షోలు సోల్డ్ ఔట్ దశలో ఉన్నాయి. నానికి ముందు నుంచి క్లాస్ హీరోగా మంచి పేరుంది. తన సినిమాలు మల్టీప్లెక్సుల్లో బాగా ఆడతాయి. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా అక్కడ బాగా జరుగుతాయి. సింగిల్ స్క్రీన్లలో మిడ్ రేంజ్ సినిమాలకు ఆశించిన స్పందన ఉండదు. 'సరిపోదా శనివారం' చిత్రానికి కూడా సింగిల్ స్క్రీన్లలో బుకింగ్స్ ఓ మోస్తరుగా కనిపిస్తున్నాయంతే. కానీ మల్టీప్లెక్సుల్లో మాత్రం తొలి రోజు ప్రతి షో ఫుల్ అయితే ఆశ్చర్యమేమీ లేదు. ఐతే 'సరిపోదా శనివారం'లో మాస్ అంశాలకు లోటు లేనట్లే కనిపిస్తోంది. నాని కెరీర్లోనే ఎన్నడూ చూడనంత హీరోయిజం, ఎలివేషన్లు, యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాలో ఉంటాయని ట్రైలర్ సంకేతాలు ఇచ్చింది.



# విశ్వంభర రేటు 100 కోట్ల పైమాటే

వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 10 విడుదల కాబోతున్న విశ్వంభర థియేట్రికల్ బిజినెస్ ని యువి క్రియేషన్స్ మొదలుపెట్టినట్టు సమాచారం. రేట్ల విషయం ఇంకా కొలిక్కి రానప్పటికీ నైజాం మైత్రికిచ్చి, సీడెడ్ తో సహా ఆంధ్ర అన్ని ప్రాంతాలకు ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్మెంట్స్ తో ఒప్పందం కుదుర్చుకునే ప్రతిపాదన దాదాపు ఓకే అయినట్టు సమాచారం. ఏపీ తెలంగాణ కలిపి సుమారు 120 కోట్ల దాకా ధరని కోట్ చేస్తున్నట్టు తెలిసింది. ఫైనల్ కాలేదు కానీ బేరసారాలకు సంబంధించిన చర్చలైతే జరుగుతున్నాయట. ఎక్కువ తక్కువ ఎంతైనా మినిమమ్ వంద కోట్లతో స్టార్టవుతుంది. చిరంజీవి గత చిత్రం భోళా శంకర్ డిజాస్టర్ అయినప్పటికీ దాని ప్రభావం మార్కెట్ మీద మరీ తీవ్రంగా పడలేదు. ఆ సినిమా విషయంలో చిరు కంటే మెహర్ రమేష్ వైపే వేళ్ళన్నీ ఎత్తి చూపాయి. విశ్వంభర ఫాంటసీ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన విజువల్ థ్రిల్లర్ కావడంతో డిమాండ్ ఎక్కువగా ఉంది. పైగా ఇన్ సైడ్ రిపోర్ట్స్, దర్శకుడు వసిష్ఠ పనితనం గురించి యూనిట్ చెబుతున్న మాటలు అంతకంతా అంచనాలు పెంచుతున్నాయి. దీని కోసమే చిరు వేరే కొత్త కమిట్ మెంట్స్ ఇవ్వకుండా విశ్వంభరకే పూర్తి సమయం కేటాయిస్తున్నారు. వచ్చే నెలలో గుమ్మడికాయ కొట్టొచ్చు. టీజర్ కూడా అదే నెలలోనే. రేటు వరకు ఎలా ఉన్నా విశ్వంభరకు పోటీ పరంగా చాలా సవాళ్లున్నాయి. బాలకృష్ణ 109 కాంపిటీషన్ కు సై అంటోంది. దిల్ రాజు తన వెంకటేష్- అనిల్ రావిపూడి మూవీని పండక్కి లాక్ చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613